ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
11 మే
2025





# నేత్రపర్వంగా నారసింహుడి జయంతి ఉత్సవాలు



## కాళీయమర్దన, రామావతారంలో యాదగిరీశుడి విహారం

## నేటితో ముగియనున్న జయంతి ఉత్సవాలు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నారసింహుడి జయంతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేదపారాయణాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నరసింహుడి జయంతి ఉత్సవాలు నేత్రపర్వంగా జరుగుతున్నాయి. జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజైన శనివారం ఉదయం స్వామివారికి నిత్య పూజల అనంతరం.. ప్రధానాలయంలో నిత్య మూలమంత్ర హవనాలు, లక్షపుష్పార్చన నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని కాళీయ మర్దన అలంకారంలో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. వజ్ర వైఢూర్యాలు, బంగారు నగలు ధరించిన స్వామివారు కాళీయమర్దన శ్రీకృష్ణ అలంకారంలో ప్రధానాలయ తిరువీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. సాయంత్రం స్వామివారికి నిత్య కైంకర్యాలు ముగిసిన తర్వాత.. నృసింహ మూలమంత్ర హవనం, హనుమద్వాహం నిర్వహించారు. అనంతరం యాదగిరీశుడిని రామావతారంలో నయనానందకరంగా అలంకరించి హనుమంత వాహనంపై ఆలయ వీధుల్లో విహరింపజేశారు. అదేవిధంగా పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కూడా రెండో రోజు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విశేష స్నపనం, నిత్యహవనం,





నృసింహ మూలమంత్ర హవనం, లక్షపుష్పార్చన పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు, సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు**

నరసింహస్వామి జయంతి ఉత్సవాలసందర్భంగా కొండపైన నిర్వహిస్తున్న సాంస్కృతిక, సంగీత, భజన, కూచిపూడి ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఉదయం యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టకు చెందిన శ్రీయాదాద్రి భక్త భజన సమాజం, వీరప్రతాప భజన మండలి, భాగ్యలక్ష్మీ మహిళా భజన మండలి బృందం చేసిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. సాయంత్రం హైదరాబాద్ కు చెందిన చిలకమర్రి సిస్టర్స్ నిర్వహించిన భక్తి సంగీతం భక్తులను కట్టిపడేసింది. అదేవిధంగా హైదరాబాద్ కు చెందిన మద్దాలి సౌందర్య బృందం, కళానృత్య నికేతన్ కూచిపూడి స్కూల్ కు చెందిన బిందు అభినయ, యాదగిరిగుట్టకు చెందిన బిందురెడ్డి, హరీష్ డాన్స్ అకాడమీ సభ్యులు చేసిన కూచిపూడి నృత్యం భక్తులను కనువిందు చేశాయి.

**నేటితో ముగియనున్న జయంతి ఉత్సవాలు**

ఈ నెల 9 నుండి వైభవోపేతంగా జరుగుతున్న యాదగిరీశుడి జయంతి ఉత్సవాలు చివరి రోజైన ఆదివారం నిర్వహించే నృసింహ జయంతి, నరసింహుడి ఆవిర్భావ ఘట్టంతో ముగియనున్నాయి. ఉదయం పూర్ణాహుతి, సహస్ర ఘటాభిషేకం.. సాయంత్రం నరసింహస్వామి జయంతి, ఆవిర్భావ నివేదన ఘట్టం, తీర్థప్రసాద గోష్టితో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.



# కొండపై ఆకట్టుకున్న హరీష్ డాన్స్ మాస్టర్ బృందం కళారూపాలు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా భక్తులకు వినోదం కల్పించేందుకు ఏర్పాటుచేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి యాదగిరిగుట్టకు చెందిన ప్రముఖ డాన్స్ మాస్టర్ జగిని హరీష్ ఆధ్వర్యంలో హరీష్ డాన్స్ అకాడమీ స్టూడెంట్స్ శనివారం రాత్రి ప్రదర్శించిన నృత్యాలలో తమ అభినయంతో ఆకట్టుకున్నారు.సువర్ణ ,నేత్ర ,సారిక, కృష్ణప్రియ, కావేరి ,అర్చన సిరి, భావన ,మనోజ్ఞ, హరిని, అమృత, శ్రీనిక, నిరాకార దేహం, నవదుర్గ, చంద్ర చూడదర, అల్లారింపు, జయ జనార్ధన, శ్రీ నార సింహం అనే పాటలపై తమ కళారూపాలను ప్రదర్శించారు ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు జగిని హరీష్ ను అభినందించారు.







ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 11 మే 2025




# సంపద పెంచుతున్నాం.. ప్రజలకు పంచుతున్నాం



## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: బీఆర్ఎస్ లూటీ చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టి సంపద పెంచుతున్నామని, పెంచిన సంపదను ప్రజలకు పంచుతున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలోని బీర్ల నిలయం ప్రాంగణంలో ఆలేరు నియోజకవర్గానికి చెందిన 236 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమపాళ్ళలో అమలు చేస్తోందని పేర్కొన్నారు. పదేళ్ళు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ రాష్ట్ర సంపదను ఖాళీ చేస్తే.. విదేశీ పెట్టుబడులు తెస్తూ రాష్ట్ర సంపదను పెంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తోందన్నారు. బీఆర్ఎస్ అసమర్థత పాలన కారణంగా దివాలా తీసిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో దూసుకెళ్లేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు అసలు, వడ్డీ కడుతూనే.. మరోవైపు సంక్షేమ పథకాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు తుర్కపల్లి మండలం ధర్మా రం నుండి బిల్యానాయక్ తండా వరకు ఏర్పాటు చేసే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్యా మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, జిల్లా నాయకుడు దుంబాల వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, మండల నాయకుడు శిఖ ఉపేందర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బిక్షపతి తదితరులు ఉన్నారు.

### జవాన్ల కోసం ఎమ్మెల్యే కొడుకు
### రూ.1 లక్ష కిడ్డీ బ్యాంక్ సేవింగ్స్ విరాళం

దేశ సరిహద్దులో పాకిస్తాన్ ఉగ్రమూకలతో వీరోచితంగా పోరాడుతున్న జవాన్ల సహాయార్థం.. తన కొడుకు బీర్ల శివమణి తన కిడ్డీ బ్యాంక్ నుండి రూ.1 లక్ష విరాళం అందజేయనున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా రూ.1 లక్ష విరాళాన్ని ప్రధానమంత్రి నిధికి ట్రాన్స్‌ఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. గత రెండు రోజులుగా టీవీలో భారత్–పాక్ ల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రసారాలను చూసిన తన కొడుకు.. దేశం కోసం ఫైట్ చేస్తున్న సోల్జర్స్ కు తాను దాచుకున్న డబ్బును పంపిస్తాను డాడీ అని తనతో చెప్పాడని తెలిపారు.

# గుట్ట మండలంలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు

**ఈనెల 15 నుంచి తరగతుల ప్రారంభం.. గుట్ట ఎంఈఓ శరత్ యామిని**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట మండల పరిధిలోని ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ఈ నెల 15వ తేదీ నుండి 15 రోజుల పాటులి నిర్వహించడం జరుగుతుందనీ యాదగిరిగుట్ట మండల విద్యాధికారి శరత్ యామిని తెలిపారు. ఇట్టి శిక్షణ శిబిరంలో యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్ (క్యారమ్, చెస్), డ్రాయింగ్‌లి లాంటి తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ శిక్షణ ఉదయం 8 నుండి 11 వరకు ఉంటుందన్నారు. మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనీ కోరారు. ప్రవేశం కొరకు క్రింద ఇవ్వబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోగలరని తెలియజేసారు.

**వేసవి శిక్షణ శిబిరాలు**

MPPS Main road% యాదగిరిగుట్ట Cell: 7674841231, ZPHS దాతారుపల్లి Cell: 98486 85972, ZPHS మల్లాపూర్ Cell: 94915 95876, ZPHS PW యాదగిరిపల్లి Cell: 9951129065, లలో జరుగుతాయని తెలిపారు.

# దిల్‌సుఖ్‌నగర్ లోటస్ లాప్‌లో మాతృ దినోత్సవ వేడుకలు



దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాదు, రోమింగ్ న్యూస్: లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లో మాతృ దినోత్సవ వేడుకలు గానంగా, భావోద్వేగభరితంగా, సంతోషభరితంగా సాగాయి. పిల్లలకు మొదటి గురువు, శాశ్వత మార్గదర్శకురాలిగా నిలిచే తల్లుల మహిమను తిలకిస్తూ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ బృందం కలిసి ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించారు. వెదురుగాలిలో పరిమళాల్లా, పిల్లల ప్రేమ సందేశాలు తల్లుల హృదయాలను తాకాయి. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన గ్రేటింగ్ కార్డులు, భావప్రధానమైన నృత్యాలు, సంగీత ప్రదర్శనలు తల్లుల మనసులను హత్తుకున్నాయి. ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా, మా ప్రగతిశీల విద్యార్థులు ప్రత్యేకంగా డిజైన్ చేసిన మాతృదినోత్సవ శుభాకాంక్షల కార్డును మా గౌరవనీయులు, విద్యా రత్న లయన్ డా. కొమటిరెడ్డి గోపాల్ రెడ్డి గారు, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ చైర్మన్, మరియు శ్రీమతి కొమటిరెడ్డి మంజుల రాణి గారు, డైరెక్టర్ – లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ వారికి అందించారు. ఈ సందర్భంగా డా. గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ %–% "ప్రతి వ్యక్తి జీవితంలో తొలి పాఠశాల అనగా తల్లి థదం. తల్లుల ప్రేమ, త్యాగం, మార్గదర్శనం మన సమాజాన్ని నిర్మించే పునాది," అని స్పష్టంగా తెలియజేశారు. మంజుల రాణి గారు తల్లుల గొప్పతనాన్ని చాటుతూ, విద్యార్థుల, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల నుంచి ప్రేమాభిమానాలతో సన్మానం పొందారు. ఆమె స్ఫూర్తిదాయక నేతృత్వం స్కూల్ సమాజాన్ని ముందుకు నడిపించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోంది. విద్యార్థులు తమ తల్లులకు హృదయాన్ని హత్తుకునే సందేశాలు అందిస్తూ ప్రేమానురాగాలను వ్యక్తపరిచారు. తమ ప్రేమను మాటల రూపంలో, కళారూపంలో, చిరునవ్వుల్లో చూపిస్తూ తల్లుల గుండెలను తాకారు. ఈ సందర్భంగా తమ మనవళ్లు మనవళ్లను సంరక్షించే సప్తపది నడకల తల్లి అమ్మమ్మలకు కూడా ప్రత్యేక సన్మానాలు అందించారు. ఈ ఉదయం విద్యార్థులు తల్లుల కోసం నిర్వహించిన వినోదభరిత ఆటలు అందరినీ ఆనందపరిచాయి. తల్లుల ప్రత్యేకతను గుర్తించి, వారికి విశ్రాంతి, ఆనందం కలిగించే కార్యక్రమాలు కొనసాగించాం. ప్రతి తల్లిని ఆదరించడమే మా లక్ష్యం. ప్రతి అమ్మ ఒక ప్రత్యేకత, ఆమెను సన్మానించడమే మా ధ్యేయం. లోటస్ లాప్ కుటుంబం తరఫున, ప్రతి తల్లికి హృదయపూర్వక మాతృదినోత్సవ శుభాకాంక్షలు! మా నమ్మకం: ఆనందంగా నేర్చుకోవడమే దీర్ఘకాలిక విజ్ఞానానికి బీజం.దీనిలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఇంచార్జి బజాజ్ మరియు టీచర్ పాల్గొన్నారు




# లోటస్ ల్యాప్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డికి అరుదైన సన్మానం

బోడుప్పల్, రోమింగ్ న్యూస్: కన్న బిడ్డలు అద్భుత భవిష్యత్ అందుకునేందుకు అక్షర భిక్ష పెట్టిన అధ్యాపకుణ్ణి తల్లిదండ్రులు ఆహ్వానించి ఆత్మీయ సత్కారం చేశారు. తమ బిడ్డల విద్యా జయకేతనాలకు కారణమైన ఆయన కాళ్లు కడిగి ఋణం తీర్చుకునేందుకు వారు చేసిన ప్రయత్నం తరిగిపోతున్న ఉపాధ్యాయుల గౌరవానికి తిరిగి జీవం పోసుకున్నట్టైంది. అందుకు సజీవ సాక్ష్యం లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ (దిల్సుఖ్ నగర్ – బోడుప్పల్ ) అధినేత డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని ఓ విద్యార్థి కుటుంబం ఋషుల కాలంనాటి మర్యాదలు చేసి అధ్యాపక వృత్తిని మళ్ళీ అందలమెక్కించారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ అధినేతకు ఓ ప్రత్యేక సన్మాన కార్యక్రమం జరిగింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ చైర్మన్, ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ గ్రీన్ అంబాసిడర్, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ జాతీయ సలహాదారులు డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ పిల్లలు లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్‌లో చదువుతున్నందుకు గర్వపడుతున్నామని, ఈ పాఠశాల ద్వారా తమ పిల్లలకు అద్భుత విద్యాజ్ఞానం లభిస్తోందని సంతోషం వ్యక్తం చేశారు. డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యాసేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమం డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి విద్యాసేవల పట్ల తల్లిదండ్రుల అభిమానాన్ని చాటి చెప్పింది. అంతేకాకుండా, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులకు ఇది సరికొత్త ప్రేరణను అందించింది. తల్లిదండ్రుల అభినందనతో తమ టీచింగ్ సిబ్బంది మరింత నిబద్ధతతో విద్యా రంగానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.
... పి. పద్మనాభ స్వామి – గణిత అధ్యాపకులు, ఐడియల్ డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్, దిల్‌సుఖ్‌నగర్.
డా. టి. స్వప్న – వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ (%ూా%), దోమ మండలం, వికారాబాద్ జిల్లా.
పి. చరితేష్ – బిట్స్ పిలానీ ప్రవేశ పరీక్షలో 219/360 స్కోర్ సాధించి, కెమికల్ ఇంజినీరింగ్ %ఽ% ఫిజిక్స్‌లో డ్యుయల్ డిగ్రీ చదువుతున్నారు.
కుమారి పి. ఇష్విత – 8వ తరగతి విద్యార్థిని, లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్, దిల్‌సుఖ్‌నగర్.

# ఐక్యంగా ఉందాం... అభివృద్ధి సాదిద్దాం

**గోపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పిలుపు**




సూర్యాపేట, రోమింగ్ న్యూస్: సూర్యాపేట పట్టణంలో జరిగిన గోపా సర్వసభ్య సమావేశంలో సూర్యాపేట జిల్లా నూతన గౌడ్ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీని ఎన్నుకన్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర గోపా అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ గోపా ముఖ్య ఉద్దేశాలను వివరిస్తూ భవిష్యత్ కార్యక్రమాన్ని సూచించారు. ఈ ఆధునిక సమాజంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలంటే చదువు ఒక్కటే పరిష్కారం అని తెలియజేశారు. అందుకే అత్యంత ప్రమాదకరమైన వృత్తి అని తెలిసిన తాళ్లు ఎక్కడము ఒకటే జీవనాధారం గా బ్రతుకుతున్న కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్నాయని తెలియజేశారు. ఆయా కుటుంబాలలో ఉన్న ప్రతి ఒక్కరు చదువుకొని తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని నాణ్యమైన జీవితం కొనసాగించాలని తెలియజేశారు. ప్రతి కుటుంబంలో చదువుకున్న వాళ్ళు ఉండాలని చదువుతోపాటు ఆర్థికంగా ఎదగటానికి అన్ని రంగాలలో పాలు పంచుకోవాలని సూచించారు. దానికోసం గోపా లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు తనకు తోచిన విధంగా పేదరిక నిర్మూలన కోసం పాటుపడాలని ఆర్థికంగా ఎదిగిన వాళ్లయితే పేదవారికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అధికారులు వేరు వేరు వృత్తులలో స్థిరపడిన ప్రొఫెషనల్స్, ఉద్యోగస్తులు గోపా లో సభ్యత్వం తీసుకుని గౌడ కమ్యూనిటీని అభివృద్ధి చెందడానికి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సభ్యాధ్యక్షులుగా గత అడహక్ కమిటీ కన్వీనర్ అల్లాడి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షత వహించారు. నూతన కమిటీ ఎలక్షన్ ఆఫీసర్ గా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పులుసు సాయిబాబా గౌడ్ వ్యవహరించారు. ఈ సర్వసభ్య సమావేశ ఏర్పాట్ల లో రాష్ట్ర ఉపాధ్యక్షులు చీకూరి సత్యం గౌడ్ ప్రధాన పాత్ర వహించారు. ఈ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం లో గోపా సభ్యులు తమ తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలియ పర్చారు. ఈ రోజు ఎన్నిక కాబడిన వారిలో ముఖ్యులు: గౌరవ సలహాదారు గా నాతి రవీందర్ గౌడ్, నూతన కమిటీ జిల్లా అధ్యక్షులు గా బూర రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి గా ఎరగాని లక్ష్మయ్య గౌడ్ , కోశాధికారిగా ఐతగాని రాంబాబు గౌడ్ , ఉపాధ్యక్షులు గా చీకూరి క్రిష్ణ గౌడ్, గోపగాని గిరి గౌడ్, బండి సైదులు గౌడ్, నామాల గురుమూర్తి గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా మారగాని వెంకన్న గౌడ్, మల్లం రమేష్ గౌడ్, మారగాని శంకర్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా రాపర్తి మహేష్ గౌడ్, బూపతి నారాయణ గౌడ్, దోరపెల్లి రమేష్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, ఈసి మెంబర్స్ గా బూర సుధాకర్ గౌడ్, కొన్నె మంజులా గౌడ్, గుణగంటి సురేష్ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, యామగాని సూర్యం గౌడ్, ఎన్నుకోవడం జరిగినది.



